పాడుబడ్డ బావులతో ఇక్కట్లు



గుడ్‌షెపర్డ్ స్కూల్ సమీపంలోని పాడబడ్డ బావి



గౌడ సంఘం వెనకాల ఉన్న పాడుబడ్డ బావి

- మురుగునీటిలో దోమలు స్వైరవిహారం
- వ్యాధుల బారిన పడుతున్న ప్రజలు
- పూడ్చివేయాలని కోరుతున్న గ్రామస్తులు

చెన్నారావుపేట : జనావాసాల మధ్య పాడుపడ్డ బావులు ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అనారోగ్యాలకు గురవుతున్నా పట్టించుకోని పరిస్థితి నెలకొంది. చెన్నారావుపేట మండలం పాపయ్యపేట గ్రామంలోని గుడ్‌షెపర్డ్ స్కూల్‌కు వెళ్లే దారిలో రోడ్డు పక్కన, అలాగే గౌడ సంఘం భవనం వెనకాల సీసీ రోడ్డు పక్కనే జనావాసాల్లో రెండు పాడుబడ్డ బావులు ప్రమాదకరంగా ఉన్నాయి. ఆ బావుల్లో గ్రామస్తులు చెత్తా చెదారం, ప్లాస్టిక్ వస్తువులు, పనికిరాని వస్తువులు వేయడంతో మురికి కూపంగా మారింది. మురుగునీటిలో దోమలు స్వైరవిహారం చేయడంతో డెంగీ, మలేరియా, విషజ్వరాలు వ్యాపిస్తున్నాయి. దోమలు విస్తరించి అనారోగ్యాలకు దారితీస్తున్నాయి. రాత్రి వేళల్లో కంటినిండా నిద్రపోయే పరిస్థితి లేదన్నారు. ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. వెంటనే అధికారులు స్పందించి బావులను పూడ్చివేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

జ్వరాలతో బాధపడుతున్నాం



పాడుబడ్డ బావిలో చెత్తా చెదారం, చెట్లు విరిగి పడటంతో నీళ్లు మురిగి దోమలు సంచరిస్తున్నాయి. పాములు కూడా ఇళ్లల్లోకి వస్తున్నాయి. దోమలతో రాత్రి వేళల్లో పడుకోలేక పోతున్నాము. దోమలు కుట్టి జ్వరాలతో బాధపడుతున్నాము.

– జాటోతు దాలమ్మ, పాపయ్యపేట

నోటీసులు అందించాం..



బావులను పూడ్చి వేయాలని నోటీసులు జారీ చేశాం. గ్రామానికి చెందిన ప్రైవేట్ వ్యక్తుల బావులు, వాటిని పూడ్చివేయడానికి ఏర్పాటు చేస్తామని తెలిపారు. నీటిని శుభ్రం చేయాలి. లేదంటే పూడ్చివేయాలని హెచ్చరించాం.

– కత్తెరపల్లి రాజు, పంచాయతీ కార్యదర్శి

ఘనంగా కొండా మురళి జన్మదిన వేడుకలు

- హాజరైన మంత్రి సురేఖ



కేక్ కట్ చేస్తున్న మంత్రి సురేఖ



సంగెం : కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

సంగెం: గీసుకొండ మండలంలోని కొమ్మాల స్టేజ్ వద్ద నిర్వహించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు జన్మదిన వేడుకలకు దేవాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ హాజరయ్యారు. బుధవారం రడం భరత్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు మంత్రి హాజరై కేక్ కట్ చేసి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గీసుకొండ మండలం అంటే ప్రత్యేక అభిమానమన్నారు. ఎంపీపీ నుంచి రాష్ట్ర మంత్రిస్థాయి వరకు ఎదిగేందుకు కష్టపడ్డారని గుర్తు చేసుకున్నారు. నాయకులు కార్యకర్తలు చేసిన రక్తదానాలు, అన్నదానాలు, నోట్‌బుక్కుల పంపిణీలు మురళీధర్‌రావు పుట్టిన రోజుకు సార్థకత చేకూరిందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు వీరరావు, కాయిత భిక్షపతి, మాజీ సర్పంచ్ బోనాల అశోక్, రాజేందర్, శ్రావణ్, బాలరాజు, యుగేందర్, శ్రీనివాస్, బాలాజీ, కృష్ణ, రాజు, కవిత, జ్యోతి, అమ్మి తదితరులు పాల్గొన్నారు.

సంగెం : మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం కాంగ్రెస్ నాయకులు అంబేడ్కర్ సెంటర్‌లో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కడిదెల కట్టస్వామి, మందాటి లక్ష్మారెడ్డి, అల్లెపు శ్యామ్‌సుందర్, కుందారపు శ్రీను, మొగిలి, శ్రీనివాస్, యాకాంబ్రాచారి, ఎల్లయ్య, ఏలియా, రామారావు, రాములు, మల్లయ్య, తిరుపతిరెడ్డి, శోభన్, అనిల్ పాల్గొన్నారు.

వంచనగిరిలో..

గీసుకొండ మండలంలోని వంచనగిరిలోని కేజీబీవీ స్థల దాత, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో చదువుతున్న 300 మంది విద్యార్థినులకు ఉపయోగపడే వాటర్‌క్యాన్లు, డమ్ములతో పాటుగా పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు, నోట్‌బుక్స్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బొల్లం శివ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కొండా అభిమానులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

బీసీ పవర్ మండల అధ్యక్షుడిగా భూస రాజు



నర్సంపేట రూరల్ : మండలంలోని మహేశ్వరం గ్రామానికి చెందిన భూస రాజును బీసీ పవర్ మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీసీ పవర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ముఖ్యఅతిథిగా బీసీ పవర్ రాష్ట్ర అధ్యక్షుడు, బీసీ కులాల ఐక్యవేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆబోతు రాజుయాదవ్ మాట్లాడుతూ బీసీల హక్కులకు భంగం కలుగుతున్న, ఈ పాలకులకు బీసీలపై సవతి తల్లి ప్రేమ కనబరుస్తున్నారన్నారు. అగ్ర వర్ణ రిజర్వేషన్లు అమలుచేస్తూ జీఓ నంబర్ 29 ద్వారా బీసీ విద్యార్థుల జీవితాలకు వెలుగు లేకుండా చేయడమే లక్ష్యంగా కుట్రపనుతున్నారన్నారు. బీపీ పవర్ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన రాజు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించి ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలి పారు. కార్యక్రమంలో బీసీ పవర్ రాష్ట్ర అధి కార ప్రతినిధి మచ్చిక రాజుగౌడ్, నియోజకవర్గ అధ్యక్షుడు బానే సుభాష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు వరంగంటి కవిత, డివిజన్ అధ్యక్షురాలు గాదం స్వప్న, రేఖ, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు కొమ్మ శ్రీకాంత్, కన్నీ పాల్గొన్నారు.

ఈవెంట్ యూనియన్ మండల కమిటీ ఎన్నిక



పులి రాజు, అధ్యక్షుడు



సంజీవరావు, కార్యదర్శి

సంగెం: గీసుకొండ మండల ఈవెంట్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా పోలేబోయిన పులి రాజు, ఉపాధ్యక్షుడిగా ఎండి.సోనీ, కార్యదర్శిగా రంపిస సంజీవరావు, కార్యవర్గ సభ్యులుగా కె. రమేష్, అంగోత్ రాజు, అల్లం శ్రీకాంత్, తుప్పరి పున్నం, కుంటాల క్రాంతికుమార్, ఇండ్ల చిన్న రాజు, ఎండి. అక్బర్, శ్రీకాంత్, కుమార్‌లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

పరీక్షల నియమాలు పాటించాలి



పర్వతగిరి : ప్రైవేట్ పాఠశాలలు విద్యాశాఖ ఆదేశాలను అనుసరించి సమయపాలన, పరీక్షల నియమాలను పాటించాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు పాక రమేష్‌బాబు సూచించారు. మండలంలోని జెడ్పీహెచ్‌ఎస్ పర్వతగిరి కాంప్లెక్స్ పరిధిలోని ప్రైవేట్ పాఠశాలలు, ఆర్‌డీఎఫ్ కల్లెడ, లయోలా హైస్కూళ్లను బుధవారం ఆయన సందర్శించారు. ప్రథమ –సంగ్రహణాత్మక మూల్యాంకన పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించా రు. ఆయన వెంట సీఆర్పీ ప్రవీణ్‌కుమార్ ఉన్నారు.

మెరుగైన సేవలందించాలి



నల్లబెల్లి : మంచినీటి సరఫరాలో గ్రామపంచాయతీ సిబ్బంది మెరుగైన సేవలు అందించాలని ఎంపీడీఓ నర్సింహమూర్తి అన్నారు. మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో ఎంపీడీఓ సమావేశం హాల్‌లో గ్రామ పంచాయతీ మంచినీటి సహాయకులకు చేతి పంపుల మరమ్మతు, నిర్వహణపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ కరదీపికను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ గ్రిడ్ డిప్యూటీ ఈఈ అజాహర్ సయ్యద్, ఈఓపీఆర్‌డీ రవి, ఏఈలు ప్రభావతి, సాయిరాం పాల్గొన్నారు.

బాణసంచా షాపులకు దరఖాస్తు చేసుకోవాలి

నర్సంపేట : మునిసిపాలిటీ పరిధిలో దీపావళి పండుగ సందర్భంగా అంగడి మైదానంలో ఏర్పాటు చేసే బాణసంచా షాపుల కోసం దరఖాస్తు చేసుకోవాలని మునిసిపల్ కమిషనర్ ఈసంపల్లి జోన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 23 నుంచి 25వ తేదీ మధ్యాహ్నం 2 గంటల వరకు మునిసిపల్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు. ఆసక్తి గలవారు సంబంధిత గడువులోగా దరఖాస్తు ఫారంతో పాటు సర్టిఫికెట్స్ మునిసిపల్ కార్యాలయలో అందజేయాలని తెలిపారు. రేకులషెడ్డు ఉన్న షాపులకు మాత్రమే అనుమతి ఇవ్వడానికి నిర్ణయించడం జరిగిందని పేర్కొన్నారు.

ప్రైవేట్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న ఇస్మాయిల్

సంగెం: గ్రామాల్లో పత్తిని కొనుగోలు చేస్తూ తూకంలో దోపిడీ చేస్తున్న ప్రైవేట్ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత కిసాన్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఎండి. ఇస్మాయిల్ డిమాండ్ చేశారు. మండలంలోని కుంటపల్లిలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్టుబడి కూడా మిగలని పరిస్థితుల్లో గ్రామాల్లోని రైతుల వద్ద దళారులు రూ.6 వేలకే పత్తిని కొనుగోలు చేస్తున్నారన్నారు. మార్కెట్‌లో జరిగే దోపిడీకి భయపడి రైతులు ఇక్కడ అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో కొనుగోలు చేసిన దళారులు అదే పత్తిని మార్కెట్‌కు తీసుకుని పోయి రూ.7వేలకు పైగా అమ్ముకుంటున్నారన్నారు. మార్కెట్ అధికారులు స్పందించి గ్రామాల్లో కొనుగోలు చేసేవారిపై చర్యలు తీసుకుని మార్కెట్‌లో జరిగే దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గోనె రాంచందర్, రాజేందర్, రాములు, అశోక్, పాపయ్య, కొమురయ్య, ఐలయ్య, మల్లయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

స్వేరోస్ సదస్సును విజయవంతం చేయాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

దుగ్గొండి: ఈనెల 27న సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో జరగనున్న స్వేరోస్ జాతీయ సదస్సును జయప్రదం చేయాలని ముదిరాజ్ మహాసభ ఎన్నారై విభాగం రాష్ట్ర అధ్యక్షుడు శానబోయిన రాజుకుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సదస్సుకు సంబంధించిన పోస్టర్లను మండల కేంద్రంలో వివిధ సంఘాల ప్రతినిధులు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మతాలకతీతంగా భారత రాజ్యాంగ ఫలాలను అందుకుని ఎదిగి తిరిగి సమాజానికి చెల్లించే వారే స్వేరోలన్నారు. కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ మాజీ చైర్మన్ పొన్నం మొగిలి, టీజీఏ జిల్లా అధ్యక్షుడు మోడెం విద్యాసాగర్, స్వేరోస్ వరంగల్ జిల్లా కార్యదర్శి కత్తి చందు, పొగాకు బాలక్రిష్ణ, కక్కెర్ల ప్రమోద్, మాడగాని రమేష్, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యానికి మించి సభ్యత్వ నమోదు చేయాలి



బీజేపీ సభ్యత్వ నమోదు చేయిస్తున్న బీజేపీ నాయకులు

నర్సంపేట : బీజేపీ సభ్యత్వాలను లక్ష్యానికి మంచి చేయించాలని ఓబీసీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నందనం శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. పట్టణంలో బుధవారం జిల్లా ఓబీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో శ్రీనివాస్‌యాదవ్, జమాండ్లపల్లి ఆనంద్, నర్సంపేట కాంటెస్ట్ ఎమ్మెల్యే అభ్యర్థి కంభంపాటి ప్రతాప్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో పలువురితో సభ్యత్వ నమోదు చేయించారు. అనంతరం శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యతిరేక విధానాలతో ఓబీసీలు విసిగిపోయి బీజేపీ పట్ల ఆకర్షితులవుతున్నారని తెలిపారు. ప్రస్తుతం ఓబీసీలకు తగిన ప్రాధాన్యం కలిగిస్తున్న పార్టీ బీజేపీ అన్నారు. కార్యక్రమంలో ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, జిల్లా ప్రచార కార్యదర్శి బాల్నె జగన్, జిల్లా నాయకులు జూలూరి మనీష్, శేఖర్, నరేష్, రమేష్, ఓబీసీ జిల్లా పదాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వైద్యకళాశాల స్థల దాతకు సన్మానం



మోహన్‌రావును సన్మానించి కళాశాల చిత్రపటాన్ని అందజేస్తున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి-స్వప్న

నర్సంపేట: నర్సంపేట చుట్టు పక్కల పల్లె ప్రాంతాల ప్రజలకు మెరుగైన విద్య, వైద్యసదుపాయం అందించడానికి నిర్మించిన మెడికల్ కళాశాల, జిల్లా ఆస్పత్రి స్థల దాత దొడ్డ మోహన్‌రావును బుధవారం తన స్వగృహంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మోహన్‌రావును శాలువాతో సన్మానించి కళాశాల చిత్రపటాన్ని బహూకరించారు. సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ జాతీయ స్థాయి కళాశాల, జిల్లా హాస్పిటల్ నిర్మాణానికి సహకరించిన మోహన్‌రావు సేవలు ఎప్పుడు చిరస్మరణీయంగా చరిత్రలో నిలిచి ఉంటాయని కొనియాడారు.

నేటితరం నాయకులకు ఓంకార్ స్ఫూర్తి



ఓంకార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంసీపీఐ(యూ) నాయకులు

దుగ్గొండి: మాజీ ఎమ్మెల్యే దివంగత మద్దికాయల ఓంకార్ నేటితరం రాజకీయ నాయకులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని ఎంసీపీఐ(యూ) పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుసుంబ బాబురావు అన్నారు. మండలంలోని రేబల్లె గ్రామంలో ఓంకార్ 16వ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. మొదట ఓంకార్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం గటిక మొగిలి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన జీవితకాలం అంతా కష్టజీవుల కోసం పోరాడిన ఘనత ఓంకార్‌కే దక్కుతుందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధపోరాటంలో నిజాం సర్కార్‌కు ఎదురొడ్డి పోరాడిన గొప్ప కమ్యూనిస్టు యోధుడన్నారు. దొరల, భూ స్వాముల దోపిడీకి వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్మించారని అన్నారు. సమావేశంలో పార్టీ డివిజన్ కార్యదర్శి రాజాసాహెబ్, నాయకులు మహ్మద్‌హుస్సేన్, పేరబోయిన చేరాలు, ఐలోని, గీసపాక కొంరయ్య, రజబెల్లి, మొగిలి, చందర్‌రావు, మేరుగు సుధాకర్, బాబురావు, రాజుకుమార్, ఎల్లయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు చేయూత



రాయపర్తి: ప్రభాకర్‌కు బియ్యం, నూనె అందిస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు



చెన్నారావుపేట : నగదు అందజేస్తున్న సంఘు బాధ్యులు



సంగెం: ఆర్థికసాయం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

రాయపర్తి: మండలంలోని పెర్కవేడు, కొండాపురం గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన బాధిత కుటుంబాలకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చేయూతనందించింది. బుధవారం ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి బాధిత కుటుంబాలను ఫోన్ ద్వారా పరామర్శించారు. తన ప్రతినిధులతో బియ్యంతో పాటు, వంటనూనె పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పెర్కవేడుకు చెందిన ఊగ వెంకటమ్మ, కొండాపురం గ్రామానికి చెందిన కూరపాటి ప్రభాకర్‌లకు ఒక్కొక్క కుటుంబానికి 75 కేజీల బియ్యం, వంటనూనెను ప్రతినిధులద్వారా అందించారు. అందజేసిన వారిలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి, గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ నాయక్‌రాథోడ్, వల్లాల సుధాకర్, రంజిత్, గ్రామస్తులు యాకయ్య, రాజు, ఎండీ ఖదీర్, సదానందం, రామ్మూర్తి, ఐలయ్య, మహేందర్ ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

మండలకేంద్రంలో ఇటీవల మృతి చెందిన అల్లాడి చంద్రమౌళి, మైస జయలక్ష్మి కుటుంబాలను బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. వారి వెంట మాజీ సర్పంచ్ నర్సయ్య, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, బీసీ సెల్ మండల ఉపాధ్యక్షుడు పోగులకొండ వేణు, సత్యనారాయణ ఉన్నారు. మండలంలోని మహబూబ్‌నగర్ గ్రామానికి చెందిన గూడ చిరంజీవి ఇటీవల మృతి చెందాడు. ఈ క్రమంలో తనతో పనిచేసిన తోటి డ్రైవర్, ఓరుగల్లు పరపతి సంఘం సభ్యుడైన చిరంజీవి కుటుంబాన్ని తోటి స్నేహితులు బుధవారం పరామర్శించారు. అనంతరం రూ.41వేల నగదును ఆర్థికసాయం అందజేశారు. డ్రైవర్స్, ఓరుగల్లు పరపతి సంఘం అధ్యక్షుడు కోడెపాక సందీప్, ప్రధానకార్యదర్శి ఐలయ్య, కోశాధికారి దిలీప్, ఉన్నారు.

చెన్నారావుపేట: మండల కేంద్రానికి చెందిన దివ్యాంగుడు తడుక అనిల్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా నేతాజీ వికలాంగుల పొదుపు సంఘం సభ్యుడైన అనిల్ రావాల్సిన డబ్బును సోదరుడు రాజుకు రూ. 26,000 బుధవారం అందించారు. అందజేసిన వారిలో సంఘం అధ్యక్షుడు జెట్టబోయిన వీర భద్రయ్య, కార్యదర్శి ఎదురబోయిన రవికాంత్, సభ్యులు ఉన్నారు.

సంగెం : నిరుపేద కుటుంబానికి స్థానిక ఎస్సై ఎల్.నరేశ్ చేయూతనందించారు. మండల కేంద్రానికి చెందిన గుండేటి మహేశ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. నిరుపేద కుటుంబానికి ఎస్సై తరఫున నాయకులు ఆర్థికసాయం అందజేశారు. రమేష్, రాజు, శ్రీకర్, అనిరుధ్, లవకుమార్, కోర్నెల్, రాజు, కుమార్, భాస్కర్, ప్రవీణ్ ఉన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



గన్నారం చెరువులో చేపపిల్లలను వదులుతున్న నాయకులు

రాయపర్తి: మత్స్యకారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. మండలంలోని తిర్మలాయపల్లి, గన్నారం గ్రామాల్లోని చెరువుల్లో మత్స్యకారుల సమక్షంలో బుధవారం కాంగ్రెస్ నాయకులు చేపపిల్లలను వదిలారు. ఈ సందర్భంగా తిర్మలాయపల్లిలోని చెరువుల్లో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముద్రబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వదిలారు. ఆయన మాట్లాడుతూ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఆదేశాల మేరకు చేపపిల్లలను వదిలినట్లు తెలిపారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల నాయకులు, మత్స్యకారులు చిక్కుడు శ్రీను, దొంతరబోయిన వెంకటయ్య, సంకరబోయిన మొగిలి, దొంతరబోయిన రాజాలు, గన్నారంలో గ్రామపార్టీ అధ్యక్షుడు చెట్టె ఎల్లేష్, జనగాం యాకయ్య, జనగాం చిన్న యాకయ్య, మత్స్యకారులు అబ్బరబోయిన నర్సయ్య, నందనబోయిన వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు

విచారణ చేసి నివేదిక సమర్పిస్తాం



డీఎల్‌పీఓకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

పర్వతగిరి : మండలంలోని కల్లెడ కెనాల్ కాల్వ పూడ్చి రియల్ ఎస్టేట్ ప్లాట్లు చేసి అమ్ముకున్నారని ఇటీవల ప్రజావాణిలో చేసిన ఫిర్యాదు మేరకు బుధవారం డీఎల్‌పీఓ వేదవతి పరిశీలించారు. కాగా గ్రామస్తుల సంతకాల సేకరణతో కెనాల్ కాల్వతో మాకు ఎలాంటి ఇబ్బంది లేదని, గతంలో పైపులైన్ వేసి ఉందని డీఎల్‌పీఓకు తెలిపారు. డీఎల్‌పీఓ మాట్లాడుతూ విచారణ జరుగుతుందని విచారణ అనంతరం ఇరిగేషన్, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా కలెక్టర్‌కు నివేదిక సమర్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ పాక శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

వైకుంఠధామంలో విగ్రహాల ఏర్పాటు



శివుడి విగ్రహం వద్ద పూజలు నిర్వహిస్తున్న దాత నరేందర్

చెన్నారావుపేట: మండల కేంద్రంలోని వైకుంఠధామం ఆవరణలో శివుడు, కాటి కాపరి విగ్రహాలను ఇదే గ్రామానికి చెందిన కుసుమ నరేందర్ తన తల్లి దండ్రులు రాములు–మల్లికాంబ దంపతుల జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేశారు. బుధవారం పూజలు నిర్వహించి విగ్రహాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి, సిద్ధార్థ విద్యా సంస్థల చైర్మన్ కంది గోపాల్‌రెడ్డి, జున్నూతుల మహేందర్‌రెడ్డి, జాగృతి స్కూల్ కరస్పాండెంట్ ఈగ సత్యనారాయణ, మాజీ జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ రఫీ, కొరె కుమారస్వామి, ములుక సాంబయ్య పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



డెంగీ నివారణ మందు పిచికారీ చేస్తున్న జీపీ సిబ్బంది

చెన్నారావుపేట : సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ సరోజ అన్నారు. మండలంలోని మగ్దుంపురం గ్రామంలో బుధవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు వైద్య, రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. గ్రామంలో దోమల మందు పిచికారీ చేయించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో సబ్‌యూనిట్ ఆఫీసర్ నందా, హెల్త్ సూపర్ వైజర్ రామెల్, వైద్య సిబ్బంది సురేందర్, మంజుల, రాణి, ఆశా కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు మత్తుపదార్థాలకు బానిస కావొద్దు

ఆత్మకూరు: విద్యార్థులు మత్తుపదార్థాలకు బానిస కావొద్దని మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ప్రహాసిత్ అన్నారు. ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం స్థానిక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో విద్యార్థులకు మనోవ్యాధి, మానసిక రుగ్మతల గురించి అవగాహన కల్పించారు. డాక్టర్ ప్రహాసిత్ మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికావొద్దన్నారు. విద్యార్థులు ఒత్తిడికి గురైతే టెలిమానస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.